ప్రజాశక్తి

ఆదివారం 18 జూన్ 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

విజ్ఞాన యాత్రపై త్వరలో చర్చ

- విఎంసికి అనువైన అంశాలు అమలు
- మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ వెల్లడి

ప్రజాశక్తి-విజయవాడ : కార్పొరేటర్ల విజ్ఞాన యాత్రలో ఈశాన్య రాష్ట్రాల్లోని పలు నగరాలు, పట్టణాల పాలనా తీరుతెన్నులు, వాటి నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను పరిశీలించి పలు అంశాలను అవగాహన చేసుకున్నారని, వీటిలో మనకు అవసరమైన అంశాలను విఎంసిలో ఎలా అమలు చేయాలో పరిశీలిస్తామని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. దీనిపై త్వరలో సంబంధిత అధికారులతో డిటైల్డ్ రిపోర్టు తయారు చేయించి చర్చిస్తామని పేర్కొన్నారు. గత నెల 31 నుండి ఈ నెల 14వ తేదీ వరకు విజయవాడ నగరపాలక సంస్థ తరుపున వెళ్లిన కార్పొరేటర్ల బృందం జరిపిన యాత్రా విశేషాలు, అచ్చిన అనుభాలపై శనివారం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ మేయర్, కమిషనర్లతోపాటు ఈ యాత్రకు నేతృత్వం వహించిన వైసిపి ఫ్లోర్‌లీడర్ అరవ వెంకట సత్యనారాయణ, టిడిపి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ యు.వెంకటేశ్వరరావు (చంటి), పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ పుండ్కర్ మాట్లాడుతూ వైసిపి, టిడిపికి చెందిన 48 మంది కార్పొరేటర్లు, ఇద్దరు అధికారులు, మరో ఇద్దరు ఆఫీసు సబార్డినేట్లు మొత్తం 52 మంది ఈ యాత్రకు వెళ్లినట్లు చెప్పారు. ఇందుకు రూ.47 లక్షలు ఖర్చయినట్లు చెప్పారు. ఈశాన్యరాష్ట్రాల్లోని ప్రధానంగా

(మిగతా 6లో)



మీడియా సమావేశంలో మేయర్ భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వైసిపి ఫ్లోర్‌లీడర్ సత్యనారాయణ తదితరులు

ఉత్తమ విద్యార్థులతో మంత్రి జోగి రమేష్, కలెక్టర్ రాజాబాబు తదితరులు



'ఆణిముత్యాలు' తయారు కావాలి


ఉత్తమ విద్యార్థులకు సత్కారంలో మంత్రి జోగి రమేష్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, తద్వారా తల్లిదండ్రులకుతోపాటు జిల్లా పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా ఎదగాలని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ సూచించారు. 'జగనన్న ఆణిముత్యాలు' జిల్లా స్థాయి కార్యక్రమం విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి ముఖ్యఅతిథిగా పాల్గొని ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న ఆణిముత్యాలను జిల్లాకు అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు, తమ వంతు కషి చేసిన ఉపాధ్యాయులకు మంత్రి అభినందనలు తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రికీ రాని ఉత్తమ ఆలోచన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపునకు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, జగనన్న విద్యా కానుక, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో మన రాష్ట్ర విద్యార్థులు రాణించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఇంగీషు మీడియా ప్రవేశపెట్టారన్నారు. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా నయా పైసా ఖర్చు లేకుండా ఎంతవరకైనా ఎన్ని లక్షలు ఖర్చయినా చదివించేందుకు ముఖ్యమంత్రి జగనన్న సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పదో తరగతిలో ఫలితాలు 10 శాతం పెరిగాయని, అలాగే వచ్చే ఏడాది మరింత ఉత్తీర్ణత శాతం పెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందన్నారు. వేల కోట్లు ఖర్చు చేసి పాఠశాలల అభివద్ధి, ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థులకు డిజిటల్ తరగతులు, ట్యాబ్స్ పంపిణీ, విద్యా కానుక పంపిణీ వంటి

(మిగతా 6లో)

23న 'జగనన్న సురక్ష'కు సన్నద్ధం

కలెక్టర్ డిల్లీరావు



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంతప్‌కుమార్

ప్రజాశక్తి - విజయవాడ

ఈ నెల 23వ తేదీ జిల్లావ్యాప్తంగా నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమానికి అధికారుల బందాన్ని సిద్ధం చేశామని ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజుకు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు వివరించారు. ఈనెల 23న రాష్ట్రవ్యాప్తంగా జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణపై శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో సచివాలయం నుండి ముత్యాలరాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నగరంలోని కలెక్టర్ విడిది కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 23 నుండి జూలై 23వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమానికి అధికారులతో కూడిన బృందాలను సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 605 సచివాలయాలు ఉన్నాయని, వీటిలో 305 సచివాలయాలు అర్బన్ పరిధిలోనూ, 275 సచివాలయాలు రూరల్ పరిధిలోనూ ఉన్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని 286 సచివాలయాలను ఆరు టీములు రోజుకు నాలుగు సచివాలయాల పరిధిలోని గహాలను 12 రోజులు ప్రతి ఇంటిని జల్లెడ పట్టి అక్కడ ఇంకా ఎవరికైన అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు అందడం లేదా ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నరా, వివిధ రకాల సర్టిఫికెట్లను పొందడంలో ఏమైనా ఇబ్బందులున్నాయా అనే అంశాలను నిశితంగా పరిశీలించి వివరాలు నమోదు చేసుకుంటారన్నారు. మండల స్థాయిలో ఎంపిడివోలు, డిప్యూటీ తహశీల్దార్ ఒక బందంగాను, తహశీల్దార్, పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కలిసి రెండో బందంగా గ్రామాలకు వెళ్లి పర్యటిస్తారన్నారు. సచివాలయానికి వచ్చే తేదీ వివరాలు ముందే నిర్ణయించి అప్పటిలోగా గ్రామంలో ఉన్న క్షేత్రస్థాయి సిబ్బంది మొత్తం ప్రక్రియ పూర్తి చేస్తారన్నారు. పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్ సిబ్బంది ఒక బృందంగా, జోనల్ కమిషనర్ లేదా డిప్యూటీ కమిషనర్ సిబ్బంది రెండో బందంగా ఏర్పడి వార్డులలో పర్యటిస్తారన్నారు. డాక్యుమెంటేషన్, సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలు అర్హతలు తదితరాలకు సంబంధించి మండలాధికారులు క్యాంపులు నిర్వహిస్తారన్నారు. సమస్యలున్న వారిని సచివాలయాల వద్దకు ఆహ్వానించి వారికి అవసరమైన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు అన్ని అందిస్తారన్నారు. తద్వారా సమస్యలు మళ్ళీ ఉత్పన్నం కాకుండా శాశ్వతంగా పరిష్కారం అయ్యే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఢిల్లీరావు వివరించారు. వీడియా కాన్ఫరెన్స్‌లో జాయింట్ సెక్రటరీ డా. నారాయణ్ భరత్ గుప్తా, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి కొడాలి అనురాధ పాల్గొన్నారు.

నేటి నుండి విద్యుత్ భారాలపై

సిపిఎం పోరుబాట, పాదయాత్రలు

ప్రజలు భాగస్వాములు కావాలని దోనేపూడి కాశీనాథ్ పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా నగరంలో ఈనెల 18నుండి 25వ తేదీ వరకు సంతకాల సేకరణ జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న భారాలను వ్యతిరేకించాలని కోరారు. ప్రభుత్వం విద్యుత్ బిల్లులు పెంచి ప్రజలకు త్రిబుల్ షాక్ ఇచ్చిందన్నారు. పెరిగిన బిల్లులతో జనంగగ్గోలు పెడుతున్నారనీ, సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వాలు సామాన్యుడి నడ్డి విరిచాయన్నారు. మరోపక్క నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు సతమతమవుతున్నా పట్టించుకోని ప్రభుత్వం కరెంట్ ఛార్జీలు పెంచే పనిలో మునిగి తేలుతోందన్నారు. గత సంవత్సరం కరెంటు ఛార్జీలు పెంచి రూ.1400 కోట్ల భారం మోపారని, అది చాలదన్నట్లు ఇప్పుడు స్లాబులు మార్చి, ప్రజల కళ్లుగప్పి సర్దుబాటు ఛార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా రూ.6వేల కోట్ల భారం వేశారని తెలిపారు. కేంద్రం తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో విద్యుత్ భారాలను విపరీతంగా మోపడానికి సిద్ధమైందన్నారు. ఛార్జీలు ఏవిధంగా తగ్గించొచ్చో పలు ఇఆర్‌సి మీటింగ్‌లలో సిపిఎం, ఇతర ప్రజా సంఘాలు చెప్పినప్పటికీ పెడ చెవినపెట్టి భారాలు మోపడం గర్హణీయమన్నారు. ఈభారాలతో జనం సతమతం అవుతున్నారని, అందుకే సిపిఎం విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా పోరుబాట పట్టిందని తెలిపారు. దీనిలో భాగంగానే నగరంలోని అన్ని డివిజన్లలో సంతకాల సేకరకణ చేట్టామని తెలిపారు. ఈనెల 18 నుండి 25వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. నగరంలో పాదయాత్రలు జరుపుతూ ప్రతి ఇంటికీ తిరిగి సంతకాల సేకరించడంతోపాటు, షాపింగ్ ఏరియాలు, కార్మిక కూడళ్లు, ఇతర జనసమూహాలు ఉన్న ప్రాంతాల్లో సంతకాల సేకరణ ద్వారా ప్రజలను భాగస్వాములను చేస్తామన్నారు.

ప్రజానీకం చైతన్యవంతులై ఉద్యమించకపోతే భవిష్యత్తులో విద్యుత్ భారాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. సిపిఎం చేపట్టిన విద్యుత్ భారాల వ్యతిరేక కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలనీ, సంతకాలు చేసి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియచేయాలనీ, విద్యుత్ పోరుబాటకు సంఘీభావం ప్రకటించాలని దోనేపూడి కాశీనాథ్ కోరారు.

గుండెపోటుతో విఆర్‌ఎ మృతి



ప్రజాశక్తి -నందిగామ : నందిగామ మండలం లచ్చపాలెం గ్రామానికి చెందిన వీఆర్‌ఏ గోపి (34) గుండెపోటుతో మృతి చెందారు. గోపికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొన్ని సంవత్సరాలుగా లచ్చపాలెం గ్రామానికి వీఆర్‌ఏ గా సేవలందిస్తూ గ్రామప్రజల మన్నలు పొందారు. వీఆర్‌ఏ మృతి పట్ల తహసీల్దార్ నరసింహారావు విచారణ వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీఆర్‌ఏ ,వీఆర్వోలు పట్టణంలో చేపల బజార్ వద్ద వున్న అతని గృహనికి చేరుకుని మతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

అజాగ్రత్త వల్లే రోడ్డు ప్రమాదాలు

- ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ పి.ఇ.సోనీలాల్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నిర్లక్ష్యం ఖరీదు ప్రాణం అవుతుందని, సరైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ పి.ఇ. సోనీలాల్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్ నందు శనివారం 'తల గాయాలు' అనే అంశంపై శనివారం ఆరోగ్య సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రహదారి ప్రమాదాల్లో గంటకు 15 మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ఈవిధంగా రోజుకి 365 మంది రహదారి ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఒక్క విజయవాడ నగరం పరిసరాల్లో 2022 సంవత్సరంలో 294 రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. వీటిలో 182 మంది మరణించారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీరిలో అధిక సంఖ్యాకులు, యువకులు,మధ్య వయసు వారే అన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబానికి, సమాజానికి ఎంతో అవసరమైన యువకులు మధ్య వయస్కులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోటారు వాహనాలు నడిపేవారు, స్కూటర్లు, బైకులు నడిపేవారు వాటి మీద ప్రయాణిస్తున్నపుడు ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్ వాడకూడదన్నారు. ఈకార్యక్రమానికి ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ జి. మారు అధ్యక్షత వహించగా స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎంఎల్‌ఎకు వినతి

ప్రజాశక్తి-సింగ్‌నగర్ : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారికి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును పని చేయనీయకుండా సర్క్యులర్ 1214 ని విడుదల చేసి. బోర్డు నిధులను జీఓ.17 ను విడుదల చేసి వేల కోట్ల రూపాయలు వాడుకోవటం చాలా దుర్మార్గమని అన్నారు. సంక్షేమ బోర్డుకు గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకున్న సకాలంలో ఇవ్వటం లేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 19వ తేదీ విజయవాడ ధర్నా చౌక్ లో నిర్మాణరంగా కార్మికుల సమస్యల



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

పరిష్కారం కోసం జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొవాలని ఆయన ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి బి.గోవింద్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు యం.బాబురావు, పి.సత్యనారాయణ, మురహరి, వై.సత్యనారాయణ, గొల్ల బాబు, నాగార్జున, పవన్, రణస్థలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జరిమానా

ప్రజాశక్తి-విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 51 మందికి న్యాయస్థానం జరిమానా విధించింది.నగరంలోని 2వ, 4వ మరియు 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 51 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులను న్యాయస్థానంలో శనివారం ప్రవేశపెట్టగా, న్యాయస్థానం వారు ఆరుగురు వ్యక్తులకు ఒకొక్కరికి రూ.15,000 జరిమానా, మిగిలిన 45 మంది వ్యక్తులకు ఒకొక్కరికి రూ.10,000 చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని నగర పోలీసు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని సి.పి తెలిపారు.

ప్రోటోకాల్‌పై ఎంపిటిసి నిరసన

ప్రజాశక్తి కంచికచర్ల : ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానం లేకపోవటం పట్ల బియస్పి ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ నిరసన వ్యక్తం చేశారు. కంచికచర్ల మండల పరిషత్ నిధులతో స్థానిక 6 వ సెగ్మెంట్ పరిధిలోని గ్యాస్ కంపెనీ రోడ్డు లో సిసి రోడ్డు నిర్మాణానికి శనివారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇతర అధికారులు హాజరయ్యారు. అయితే 6 వ సెగ్మెంట్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపిటిసి బర్రె ఉదయ్ కిరణ్ కు మాత్రం ఎలాంటి సమాచారం లేదు. దీంతో తన సెగ్మెంట్ పరిధిలో జరిగే అభివద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం కార్యక్రమాలకు తనను పిలవకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రోటోకాల్ ఉల్లఘిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించకుండా తనను అవమానించారని మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ విషయాన్ని కలెక్టర్ దష్టికి తీసుకెళ్ళతుప్నట్లు పేర్కొన్నారు.

మొక్కలు నాటిన గ్రామస్తులు

ప్రజాశక్తి -నందిగామ : స్వచ్ఛంద సంస్థలు మరియు దాతల సహకారంతో పున్నవెళ్లి కొత్తపాలెం గ్రామంలో శనివారం 400 మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏకం ఫౌండేషన్ ఆసరా ఫౌండేషన్ వెలది కొత్తపాలెం గ్రామ పంచాయతీ సంయుక్త భాగస్వామ్యంతో కొత్తపాలెం గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల పరిసరాలలో, పున్నవల్లి గ్రామం వెళ్లే ప్రధాన రహదారికి ఇరుప్రక్కలా 400 మొక్కలను నాటించారు. ఈ కార్యక్రమంలో చింతోటి ప్రసాద్ , కోటేశ్వ రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం , ఆసరా అధ్యక్షులు వాసిరెడ్డి వంశీ తదితరులు పాల్గొన్నారు.

'గడపగడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-గంపలగూడెం : అతి చిన్న గాదెవరిగూడెం గ్రామంలో 9 కోట్ల రూపాయలను సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేసినట్లు తిరువూరు శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. శనివారం ఊటుకూరు గ్రామ ఎంపీటీసీ పరిధి గ్రామీణ గాదెవరిగూడెం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ప్రతిఫటన సందర్శించి ప్రజలకు అందిన ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో పర్యటిస్తున్న నేపథ్యంలో పలు సమస్యలు తమ దష్టికి తెచ్చారని ఆ సమస్యలను పరిష్కరించేందుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపీపీ గూగులమ్మ గుడి శ్రీలక్ష్మి, జడ్పిటిసి కోట శామ్యూల్ అధికారులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిపి

ప్రజలకు నమ్మకం కలిగించేలా వైద్యసేవలందించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-వీరులపాడు : వైద్యులు ప్రజల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై నమ్మకం కలిగించేలా వైద్య సేవలు అందించాలని ఎంపీపీ కోటేరు లక్ష్మి పేర్కొన్నారు. మండల కేంద్రమైన వీరులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివద్ధి కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ముందుగా ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుఖ ప్రసవాలు జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. ఆరోగ్య కేంద్ర పరిధిలోని గ్రామాల్లోని గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి, పోషక ఆహారాలు తీసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఆమె తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు మారపాక మహాలక్ష్మి, కన్నమాల సురేష్ బాబు, వైద్యాధికారి దీపిక, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆణిముత్యాల ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించి గ్లోబల్ ఎడ్యుకేషన్ అందించాలని విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. నగరంలోని సిద్దార్థ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో శనివారం జరిగిన జగనన్న ఆణిముత్యాలు జిల్లా స్థాయి సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మాజీ మంత్రి, పశ్చిమ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ యస్.ఢిల్లీరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు పలువురు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన వారికి రూ.50వేలు, రూ.30వేలు, రూ.15వేలు ప్రతిభ పురస్కారానికి పదో తరగతి పరీక్షల్లో 27 మంది, ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరంలో 15 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నగదు చెక్కు, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్, జిల్లా విద్యాశాఖ అధికారి సీవి రేణుక, ఏపీ భట్రాజ్ కార్పొరేషన్ చైర్మన్ కె.గీతాంజలిదేవి, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ, పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తిరువూరు :** పదవ తరగతి విద్యార్థులు మొదటి నుంచే ప్రణాళికబద్ధంగా చదవవాలని కాంప్లెక్స్ చైర్మన్ పి.వి.ఎన్.ప్రసాద్ సూచించారు. మండలంలోని గానుగ పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గత ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షలలో పాఠశాల స్థాయిలో తొలి మూడు ర్యాంకులు సాధించిన వి.లక్ష్మీ, కె.అశ్వతేజ, ఎ.గౌతమిలకు జగనన్న ఆణిముత్యాలలో భాగంగా నగదు, ప్ర శంసా పత్రాలను అందజేశారు. ఈకా ర్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యు లు ఆదిలక్ష్మీ, గ్రామ సర్పంచ్ వి.కష్ణ వేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** ఎయిమ్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని రాష్ట్ర ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అభినందించారు. స్థానిక వాగ్దేవి మహిళ కళాశాలకు చెందిన యోషిత అనే విద్యార్థి ఇటీవల జరిగిన నీట్ (2023) పరీక్షా ఫలితాలలో 539 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంకు సాధించింది. దీనితో ఎయిమ్స్ నందు ఫ్రీ మెడికల్ సీట్ సాధించిన సందర్భంగా నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి యోషితను ఉదయభాను అభినందించారు. అలాగే ఆమెకు పదివేల రూపాయల నగదును అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థి తల్లిదండ్రులు, కళాశాల యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలకు సన్మానం, సర్టిఫికెట్ బహుకరణ, నగదు పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధర్మశీల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయ భాస్కర్‌రెడ్డి, సర్పంచి మల్లాది రాణి, ఎంపీటీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు **ప్రజాశక్తి- గంపలగూడెం :** మండల పరిధిలో గల సత్యాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆణిముత్యాలకు ప్రోత్సాహకాలు అందజేత కార్యక్రమం జరిగింది. ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు విద్యార్థులకు అందజేశారు. సర్టిఫికెట్ తో పాటు సన్మానించినట్లు పాఠశాల హెచ్‌ఎం ఎం శేషం రాజు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాసరావు, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ కే విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - నందిగామ :** పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన అనాసాగరం జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శనివారం బంగారు. రజిత పథకాలు అందజేశారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా శనివారం అనాసాగరము గ్రామంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యి ప్రథమ స్థానంలో నిలిచిన నల్లపు చరణ్ తేజ, ద్వితీయ స్థానం పొందిన నల్లపు ఆదిలక్ష్మి, తతీయ స్థానం పోన్దిన పోలా గోపిశ్రీనివాస్ బంగారు రజిత కాంస్య పతకాలతో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం చిరుమామిళ్ల శ్రీనివాసరావు , కౌన్సిలర్ పాకాల పాటి కిరణ్ కుమార్ , యూపీహెచ్సీ 1చైర్మన్ రవీంద్రబాబు, గ్రామ పెద్దలు చాపల మల్లికార్జున రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల :** విద్యా వ్యవస్థ ను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా రూపుదిద్దుకోవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కొత్త ఆధ్యాయానికి శ్రీకారం చుట్టారని జెడ్ పి టి సి వేల్పుల ప్రశాంతి అన్నారు. కంచికచర్ల జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులను ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పజాశక్తి-ఇబ్రహీంపట్నం :** కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆణిముత్యాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో మొదటి స్థానాల్లో నిలిచిన విద్యార్థినులు దేవరకొండ హేమలత(546)జునపూడి స్మృతి నిహారిక(534) చెన్నా స్వప్నశ్రీ(519)లను అభినందించే కార్యక్రమం చేపట్టారు. ఇందులో ముఖ్య అతిథులుగా హజరైన జడ్పీవైస్‌ఛైర్‌పర్సన్ గరికపాటి శ్రీదేవి, ఇబ్రహీంపట్నం ఎమ్‌పిపి పాలడుగు జ్యోత్స్న మండల విద్యాశాఖాధికారి పుష్పలత హజరై మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాల పేరెంట్స్ కమిటీ చై ర్మన్, పేరెంట్స్ కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తిరువూరులో...



నందిగామలో..

పటిష్టంగా జగనన్న సురక్ష అమలు చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని వాలంటీర్లకు, సిబ్బందికి అవసరమైన తర్ఫీదునిచ్చి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈ నెల 23న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అమలు కానున్న జగనన్న సురక్ష కార్యక్రమం అమలు తీరుపై శనివారం అమరావతి సచివాలయం నుంచి ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి రేవు ముత్యాలరాజు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయనకు కలెక్టర్ తెలిపారు.

కార్మికుల ఉపాధి కోసమే పనులు

ప్రజాశక్తి-గన్నవరం

ఉంగుటూరు మండలం నాగవరప్పాడు గ్రామపంచాయతీలో ఎంపిడిఒ జిఎస్‌వి శేషగిరిరావు ఉపాధి హామీ పథకం పనులను శనివారం పరిశీలించాఉ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పంట బోదెలు పూడిక తీయడం ద్వారా శివారు ప్రాంతాల్లోని పొలాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. గ్రామంలో 70 మంది కూలీలకు పని కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వసంత కుమార్, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

బదిలీపై వచ్చిన కార్యదర్శులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం)

ఉంగుటూరు మండలం పెద ఆవుటపల్లి పంచాయతీ కార్యదర్శి గా బదిలీపై వచ్చిన బాణావత్ దీప్తి, ఇందుపల్లి కార్యదర్శిగా మైలవరం మండలం నుండి బదిలీపై వచ్చిన బి కోటేశ్వరరావులను మండల పరిషత్ సిబ్బంది తరపున శనివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో గొరిపర్తి వెంకట శేషగిరిరావు పంచాయతీ కార్యదర్శులను అభినందించారు.

భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మహానాడు వేదికగా మహిళల, రైతుల, యువత భవిష్యత్తుపై ప్రకటించిన మేనిఫెస్టోను కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం మచిలీపట్నం మండలం బుద్ధాలపాలెం గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి,పొలిట్ బ్యూరో మెంబర్ కొల్లు రవీంద్ర ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను మహిళలు, యువకులు, రైతులకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు, తలారి సోమశేఖర్, గోపు సత్యనారాయణ, లంకే నారాయణ ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-పెదపారుపూడి

మండలం మండలంలోని వానపాముల సమీపంలో విజయవాడ నుండి గుడివాడ వైపు వెళ్తున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు అదుపు తప్పడంతో ప్రక్కనే ఉన్న పంటబోదులోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో 68 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంభవించలేదని స్థానిక ఎస్సై పి.నాగ కళ్యాణి శనివారం తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



ప్రమాదానికి గురైన బస్సు

గ్రామస్థాయితో రిజిస్ట్రేషన్లతో ఎంతోమేలు : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్లు ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటాయని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ మచిలీపట్నం మండలంలోని పోతిరెడ్డి పాలెం సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో జరుగుతున్న వివిధ రకాల రిజిస్ట్రేషన్ల వివరాలు జిల్లా కలెక్టర్ సంబంధిత సచివాలయ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా కంప్యూటర్లో ఐ.జీ.ఆర్.ఎస్. ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ వివరాలు పరిశీలించారు. వైయస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్షా పథకం కింద రూపొందించిన భూకమత పటాల పుస్తకం పరిశీలించారు. మండల తహసిల్దార్ సునీల్ బాబు జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ పోతిరెడ్డిపాలెం సచివాలయ పరిధిలో పొట్లపాలెం, పోతిరెడ్డి పాలెం గ్రామాలు ఉన్నాయని, ప్రస్తుతం వెబ్ల్యాండ్ 1.0 లో ఫేస్ వన్ లో ఉన్నామని కొత్త వర్షన్ 2.0లోకి సాఫ్ట్వేర్ ఇంకా రావాల్సి ఉందని చెప్పారు. ఇప్పటివరకు సచివాలయం పరిధిలో పొట్లపాలెం రెవెన్యూ గ్రామానికి సంబంధించి మొదటి విడతలో రిజిస్ట్రేషన్ మొదలు పెట్టామని ,గత సంవత్సరం మే నెల నుండి ఇప్పటివరకు 46 రిజిస్ట్రేషన్లు చేశామని ఎవరైనా రిజిస్ట్రేషన్ కోసం వచ్చినప్పుడు అడంగల్, ఆర్.ఓ.ఆర్ సరిగా ఉన్నాయా లేదా పరిశీలించి డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్ తో సరిపోల్చుకుని రిజిస్ట్రేషన్



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ రాజబాబు

చేయడం జరుగుతోందని, కొత్తగా కొత్తపూడి రెవెన్యూ గ్రామానికి సంబంధించి రిజిస్ట్రేషన్ చేయడానికి అనుమతి వచ్చిందని పంచాయతీ కార్యదర్శి అంబటి దివ్య, డిజిటల్ సహాయకులు మహేష్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. పొట్లపాలెం రెవెన్యూ గ్రామం పెడన సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఉందని, కొత్తపూడి రెవెన్యూ గ్రామం మచిలీపట్నం సబ్ రిజిస్ట్రార్ పరిధిలో ఉందని ఈ రెండు ఒకే కంప్యూటర్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టుటకు అవకాశం లేకుండా పోతుందని ఇంకొక కంప్యూటర్ ఆవశ్యకత ఉందని వారు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఆటో ముటేషన్ సౌకర్యం లేదని వారు కలెక్టర్ కు తెలిపారు. ఆ సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రిజిస్ట్రార్ పివివి దుర్గాప్రసాద్, డి ఎల్ డి ఓలు సుబ్బారావు, పద్మ, ఎంపీడీవో బాలకష్ణ రావు, సర్వేయరు రామకష్ణ పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

మరో పది మందికి మార్గం చూపించాలి : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

పేద విద్యార్థులకు సహాయం చేసి వారిని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహిస్తే.. తర్వాత వారు మరో 10 మందికి మార్గం



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న డాక్టర్ వల్లభనేని వంశీమోహన్

చూపిస్తారనేది తన ఆలోచన అని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అన్నారు. శనివారం వైసిపి కార్యాలయంలో నియోజకవర్గంలో ఇంటర్మీడియట్, టెన్త్ లో అత్యధిక మార్కులు సాధించిన పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఇంట్రాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. వంశీ మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో పడిన ఇబ్బందులు తాను చేరాలనుకున్న ఎంబిబిఎస్ లక్ష్యానికి అవరోధం కలిగించినట్లు తెలిపారు. పేద కుటుంబాల్లోని మెరిట్ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాటు తన సొంత నిధులు ఇచ్చి వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం..టెన్త్ లో బెజవాడ శ్రీరామ్ (పాతపాడు), రెడ్డి పూజిత,, (కేసరపల్లి), ఎండీ. సాయి సమీర్ (నున్న), జంపా చైతన్య సాయి (చాగంటిపాడు),పర్వీన్(మణికొండ)గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రేవతి, రమ్య (వీరప్పనేని గూడెం), గన్నవరానికి చెందిన బీటెక్ విద్యార్థి సాయి గణేష్ (విద్యానగర్), ఈడే శుభశ్రీ లకు ఎమ్మెల్యే సొంత నిధులు ఒక్కొక్కరికి రూ.25000 చొప్పున రూ.2.20 లక్షలు నగదు రివార్డులుగా అందించారు. పిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. **కోడూరు** : జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం భాగంగా పాఠశాల స్థాయి నగదు పురస్కారాల కార్యక్రమం శనివారం కోడూరు మండలం స్వతంత్ర పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు ఆలా వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. కోడూరు జడ్పిటిసి యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి టీవీఎం రామదాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలలో ప్రతిభను కనబరిచి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన జరుగు జగదీష్, ఆళ్ళమూడి సరయు, ఈర్ల ధన శేఖర్ మనస్విని లకు రూ.3000, రూ.2000, రూ.1000 నగదు, ప్రశంసా పత్రాలు,మెడళ్లను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు తిమ్మన వెంకట నాంచారయ్య, విద్యా కమిటీ చైర్మన్ గల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న జెడ్పీటీసీ యాదవరెడ్డి సత్యనారాయణ

ప్రజలను ఎంతో కాలం మోసం చేయలేరు : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

విలువలతో కూడిన రాజకీయాల చేస్తూ అజాత శత్రువుగా పేరు పొందిన వ్యక్తి మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అని పలువురు టిడిపి నాయకులు స్పష్టం చేశారు. శనివారం స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎంవి బాబా ప్రసాద్ మాట్లాడారు. కొల్లు రవీంద్ర కుటుంబం మొదటి నుండి వ్యాపార, వ్యవసాయ కుటుంబం అని అటువంటిది మోకా భాస్కరరావు హత్య కేసులో అన్యాయంగా ఆయన ఇరికించి 52 రోజులు పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టించారన్నారు. మీ ముఖ్య అనుచరుడే ఇటీవల జనసేన తీర్థం పుచ్చుకున్న కొరియర్ శ్రీను మోకా భాస్కరరావు హత్య కేసులో పేర్ని నాని,ఆయన ముఖ్య అనుచరుడు లంకె వెంకటేశ్వరరావు పాత్ర ఉందని చెప్పాడని ఇప్పుడు ఏమంటారో చెప్పాలన్నారు. ప్రజలు మొదటి నుండి చెబుతూనే ఉన్నారన్నారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నిజం ఎంతకాలం దాయలేరని ఇప్పుడు వాస్తవాలన్నీ వెలుగులోకి వస్తున్నాయన్నారు. మాజీ జెడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్ మాట్లాడుతూ విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తులు మాజీ మంత్రి నరసింహారావు, కొల్లు రవీంద్ర లదన్నారు. పార్టీ పట్టణ నగర అధ్యక్షులు ఇలియాస్ పాషా, కార్యదర్శి వెంకన్న మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లంకే శేషగిరిరావు పాల్గొన్నారు.

ఎన్‌టిటిఎఫ్ విద్యార్థులకు ఉద్యోగాలు

గన్నవరం : ఎన్‌టిటిఎఫ్ గన్నవరంలో మూడేళ్ల డిప్లొమా ఇన్ టూల్ ఇంజనీరింగ్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ కోర్సు పూర్తయిన వెంటనే క్యాంపస్ ప్లేసెమెంట్ లో డి-విన్సీ ఇన్నోవేటివ్ డిజైన్ సోలుష న్స్‌లో ఉద్యోగాలు సాధిం చారని కళాశాల ప్రిన్సి పాల్ డి.మహీధర్ తెలిపారు. శనివారం కళాశాలలో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్‌టిటిఎఫ్‌లో చేరిన విద్యార్థులకు ఉద్యోగానికి సిద్ధంగా వుండే నైపుణ్యమైన ప్రొఫెషనల్‌గా తయారుచేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎన్ టి టి ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రిన్సిపాల్

నేడు మైత్రి ఫౌండేషన్ వార్షిక వేడుకలు

మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నం మైత్రీ ఫౌండేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు షార్కీ గర్ల్స్ హాస్టల్లో పట్టణ ప్రముఖులు, సమాజ సేవకులు, దాతల సమక్షంలో నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు కె.వేణు కుమార్ తెలిపారు. స్థానిక బిఈఎల్ యూనియన్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 100 మంది పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, ఇతర సామాగ్రితో పాటు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. నగర ప్రజలు, దాతలు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు ఏ ఆర్ కె వర ప్రసాద్, కార్యదర్శి డి రాధాకృష్ణ, ట్రెజరర్ శ్రవణం శివ, ఉపాధ్యక్షులు బి.గంగయ్య నాయుడు, జాయింట్ కార్యదర్శి జి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ

మచిలీపట్నం అర్బన్ : స్థానిక నారాయణపురం మునిసిపల్ పాఠశాలలోని ఎస్టీ విద్యార్థినీ, విద్యార్థులకు మచిలీపట్నం దుర్గ కళా పీఠం ఆధ్వర్యంలో శనివారం దుస్తులు, పుస్తకాలు, పోషక పదార్థాలు పంపిణీ చేశారు. పీఠం అధ్యక్షులు చలమలశెట్టి గాంధీ మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులకు రూ.25 వేలు ఖరీదు చేసే బట్టలు, మామిడి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, పుస్తకాలు, జామెంట్రీ సామాన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ దుర్గ కళాపీఠం ప్రతి ఏడాది నిరుపేదలైన ఎస్టి కాలనీ పిల్లలకు క్రమం తప్పకుండా బట్టలు అందించి ప్రోత్సహించడం ఆదర్శప్రాయమన్నారు. ఆర్టీసీలో పనిచేసే ప్రవాస భారతీయులు పెనుమాక కమలాకర్ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. జిల్లా బీసీ సంఘం నాయకులు గడ్డం రాజు విద్యా ప్రమాణాలు పెంచడంలో ప్రభుత్వం మరింత నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన అధ్యాపకురాలు సఫియా బేగం, కొటక్ మహేంద్ర బ్యాంక్ ఉద్యోగి తాడేపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి



ప్రజాశక్తి-నందిగామ : రాష్ట్రంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్యాప్టో రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు , ఎన్టీఆర్ జిల్లా ప్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ వేముల. బిక్షమయ్య ఆధ్వర్యంలో శనివారం నందిగామ నియోజకవర్గంలోని ప్యాప్టో సభ్య సంఘాల నాయకులందరూ నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్‌రావు కి శనివారం రాత్రి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కోశాధికారి మహేశ్వర వెంకటేశ్వరరావు, వేముల. భిక్షమయ్య మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని నిరోధిం చాలన్నారు. పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జీవో ఎంఎస్ నెంబర్ 117 ను రద్దు చేయాలన్నారు. బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలన్నారు. పదోన్నతులను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. 11వ పిఆర్సి బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.ప్యాప్టో నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది దశల ఉద్యమ కార్యచరణలో భాగంగా రెండవ దశలో బాగంగా స్థానిక శాసనసభ్యులకు వివిధ సమస్యల మీద ప్రాతినిధ్యం చేయటం జరిగిందన్నారు.చట్టబద్ధమైన 12వ పి ఆర్ సి ని వెంటనే నియమించాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు 11వ పి ఆర్ సి కి అనుగుణంగా పెంచాలి అనే ప్రధానమైనటువంటి డిమాండ్లను ప్రభుత్వం దష్టికి తీసుకొనివెళ్ళి వెంటనే పరిష్కారం దిశగా తమ వంతు ప్రయత్నం చేయాలని స్థానిక శాసనసభ్యుల గారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ నాయకులు మహేశ్వర వెంకటేశ్వరరావు నాయకులు ,ఎపిటిఎఫ్ఫ్ నాయకులునేని. నాగేశ్వరరావు, ఎస్ టి యు నాయకులు అరుణ కిషోర్ ,విక్టర్ నగేష్ పాల్గొన్నారు.



దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. శ్రీనివాస్ శనివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అలాగే దుర్గమ్మను దర్శించుకునేందుకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం అమ్మవారి ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. వేదపండితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. అనంతరం వీరు అమ్మవారి పంచహారతుల సేవలో పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష చేస్తున్న ఆర్‌డిఒ రవీంద్రరావు

భూ సర్వే సకాలంలో పూర్తి చేయాలి :ఆర్‌డిఒ

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలోని రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి ఏ. రవీంద్రరావు ఆధ్యక్షతన నందిగామ డివిజనల్ సర్వేయర్, నందిగామ డివిజన్ పరిధిలో గల తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష లో ఆర్డీఓరి రవీంద్రరావు మాట్లాడుతూ సర్వే ను సకాలంలో పూర్తి చేయవలసినదిగా ఆదేశించారు. స్పందన కార్యక్రమంనందు వచ్చిన అర్జీలను విచారణ చేసి సకాలంలో ముగించాలన్నారు. వాటర్ టాక్స్, మ్యుటేషన్స్ అర్జీలను ఓటిసి క్యాస్ట్ ఇన్కమ్ ఇతర అర్జీలను సకాలంలో విచారణ చేసి ముగించవలసినదిగా తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో అన్ని మండల కార్యాలయ సిబ్బంది ఎటువంటి అవినీతికి పాల్పడకుండా నిబంధనల ప్రకారం సకాలంలో వారికి కేటాయించిన విధులను నిర్వహిం చాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు.

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి : టిడిపి

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం మే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికులా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. స్థానిక తంబరేణి గార్డెన్స్ నందు శనివారం మండల పార్టీ అధ్యక్షుడు చింతల సీతారామయ్య ఆధ్వర్యంలో మండల , పార్టీ విస్తతస్థాయి సమావేశం, చర్చలు జరిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను బలంగా ప్రతీ ఇంటికీ తీసుకు వెళ్ళాలి అని కోరారు. మహిళలను శక్తి వంతులను చేయడం.. తల్లికి వందనం.. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.. రైతుల సమస్యలు.. బీసీ లకు రక్షణ పై తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యతను టీడీపీ శ్రేణులు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు పాల్గొన్నారు.

చంద్రబాబు డైరెక్షన్లో పవన్‌కళ్యాణ్ ముసుగు యాత్రలు

- కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు



మాట్లాడుతున్న ఆడపా శేషు

ప్రజాశక్తి-విజయవాడ : టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ ముసుగు యాత్రలు చేస్తూ... తన ఉనికి కోసం పూటకో మాట, ప్రాంతానికో మాట మాట్లాడు తున్నారని కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపాశేషు అన్నారు. కాపు కార్పొరేషన్ కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ చంద్రబాబు స్క్రిప్ట్ ను పవన్ చదువు తున్నారని విమర్శించారు. సీఎం జగన్మోహ న్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వారు భయప డుతున్నారని అన్నారు. సిఎం జగన్ చేసిన సంక్షేమాన్ని, అభివద్ధిని పవన్ కళ్యాణ్ పరోక్షంగా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నాడని అన్నారు. జగన్ పాలన ఎలా వుందో ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు. సిఎం జగన్ చేస్తున్న మంచిని పవన్ బూటకపు మాటలతో వంచిస్తున్నారని అన్నారు. గతంలో కె.ఏ పాల్ ను కామెడీ యాక్టర్ గా చూసేవారని, కానీ నేడు అదే స్థాయిలో పవన్ కళ్యాణ్ ఏ స్థాయికి దిగజారారో ఆలోచించు కోవాలన్నారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ లాబీయింగ్ గురించి తెలుసుకొని ప్రజలు సీఎం జగన్‌ను గెలిపిం చారన్నారు. సంక్షేమం, అభివద్ధి దేశంలో ఎక్కడ జరగని విధంగా మన రాష్ట్రంలో జరుగుతుందని అన్నారు.



శ్రీ తిరుపతమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ.1,40,15,588

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి భక్తులచే సమర్పించిన హుండీల కానుకల ద్వారా 1,40,15,588 రూపాయలు ఆదాయం సమకూరిందని ఆలయ డిప్యూటీ కలెక్టర్,కే. రమేష్ నాయుడు తెలిపారు. ఆలయంలోని మొత్తం హుండీలను శనివారం లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈహుండీల లెక్కింపు లో సాధారణ హుండీల ద్వారా 1,28, 35,328 రూపాయలు, అన్నదానం హుండీ ద్వారా 11,80,260 రూపాయలు మొత్తం వెరసి 1,40, 15,588 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. అలాగే 118 గ్రామాల బంగారు, 1.230 మిల్లీ గ్రాముల వెండి వచ్చినట్టు పేర్కొన్నారు. నందిగామ ఎండోమెంట్ అధికారి ఫణికుమార్, చైర్మన్ చెన్న కేశవరావు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత : ఎంఎల్‌ఎ



సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి కంచికచర్ల : గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు స్థానిక సంస్థల నిధులు ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండల పరిషత్ నిధులతో స్థానిక 6 వ సెగ్మెంట్ పరిధిలోని గ్యాస్ కంపెనీ కి వెళ్ళే రోడ్డు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివద్ధికి జగన ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సిసి రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల సునీత, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు, జెడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, ఎంపిడివో కె బాల శంకరరావు, కార్యదర్శి మీర్జావలి, ఏఈ రవికుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ మాడుగుల శంకర్, నాయకులు చింతా రవి, వేల్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ వర్సిటీ డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం

ప్రజాశక్తి- నందిగామ : యు.జి.సి గుర్తింపు పొందిన డా. బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2023-2024 విద్యా సంవత్సరానికి సిబిసిఎస్ సెమిస్టర్ విధానంలో మూడు సంవత్సరాల డిగ్రీ బిఏ, బి.కామ్, బిఎస్‌సి కోర్సుల లో ప్రవేశాలు ప్రారంభం అయినట్లు కె.వి.ఆర్ కళాశాల అభ్యాసకులు సహాయ కేంద్రం కోఆర్డినేటర్ ఏలూరి పిచ్చేశ్వరరావు తెలియ చేశారు. ఈ ప్రవేశాలకు ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, ఐ టి ఐ, పాలిటెక్నిక్, రెండు సంవత్సరముల డిప్లొమా కోర్సులు పాస్ అయిన విద్యార్థులు అర్హులు అని పేర్కొన్నారు. పూర్తి వివరములకు యూనివర్సిటీ వెబ్సైట్ WWW. braouonline.in ద్వారా కానీ, అధ్యయన కేంద్రం ఆఫీసు నంబర్ 7382929685ను సంప్రదించాలని కోరారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎన్‌టిఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ గౌస్ మొహిద్దీన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మైనార్టీల సంక్షేమానికి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని, ఆయనకు రుణపడి ఉంటామని ఎన్‌టిఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్ తెలిపారు. 'హర్ దిల్ మే వైఎస్ఆర్ - హమ్ సబ్ జగన్ కే సాత్' కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వక్ఫ్ బోర్డు ఛైర్మెన్ షేక్ గౌస్ మొహిద్దిన్ ఇస్లాంపేట హమీద్ వీధిలోని మర్కజే జామియా మసీదు వద్ద స్థానిక ముస్లిం పెద్దలు, మసీదు బాధ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గౌస్ మొహిద్దిన్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే మును పెన్నడూ లేని విధంగా వైఎస్ జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల వివరాలను గణాంకాలతో వారికి వివరిం చారు. స్థానిక పెద్దలు చాన్ బాషాతో పాటు మసీదు ప్రెసిడెంట్ ఈసుఫ్ ఖాన్, సెక్రెటరీ ఫారుక్ ఖాన్, ట్రెజరర్ అల్తాఫ్ హుస్సేన్ పాల్గొన్నారు.

చేపల చెరువు తవ్వకాలను అడ్డుకున్న అధికారులు

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని కుదప రెవెన్యూ పరిధిలోని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చేపల చెరువు తవ్వకాలు సాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే రెడ్డిగూడెం మండలం, కుదప గ్రామ రెవెన్యూ పరిధిలోని ఓబులాపురం గ్రామం నాగసానిపాటి వారి చెరువుకు వెళ్లే సప్లై ఛానల్ ను ఆనుకొని ఉన్న సర్వే నెంబరు 449/1 లో ఉయ్యూరు అంజిరెడ్డి కి చెందిన సుమారు 9.41 ఎకరాల వరి మాగాణి భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చేపల చెరువు తవ్వకాలు సాగుతున్నాయి. ఈ చేపల చెరువు తవ్వడం వలన ఓబులాపురం నాగసానిపాటి చెరువుకు నీళ్ళ వెళ్లడం ప్రశ్నార్ధక మౌతుంది. భవిష్యత్తులో ఆ చెరువు కింద ఆయకట్టు వరి పోలాలకు నీటి ఎద్దడి వచ్చి పంటలు నష్టపోయే ప్రమాదం ఉందనే ఉద్దేశంతో పంచాయతీలు అనుమతులు మంజూరు చేయలేదు. ఈ సర్వే నెంబరు లో చేపల చెరువు తవ్వకాలు చేయకూడదని పలుమార్లు అధికారులు సూచించారు. దాంతో తాత్కాలికంగా చెరువు తవ్వకాలు ఆపేశారు. కానీ రెవెన్యూ అధికారుల హెచ్చరికలను సైతం లెక్క చేయకుండా గత నాలుగు రోజులుగా రాత్రి వేళల్లో రెండు ప్రొక్లయిన్ లతో చేపల చెరువు తవ్వకాలు సాగుతున్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ అధికారులు అధికారులు పోలీసు సిబ్బందితో వెళ్లి అక్రమంగా తవ్వుతున్న చేపల చెరువు త్రవ్వకాలు అడ్డుకుని ప్రొక్లయిన్ లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అనుమతులు లేకుండా చెరువులు తవ్వితే కఠిన చర్యలు : తహసీల్దార్



మండలంలో చేపల చెరువుల తవ్వకాలకు ఎలాంటి అనుమతులు లేవని ఎవరైనా సరే అనుమతులు లేకుండా అక్రమ చేపల చెరువు త్రవ్వకాలు చేపడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే టిడిపి ఆరోపణలు : వైసిపి

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అడుగు జాడల్లో పయనిస్తూ నిరంతరం అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యాలుగా పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ పనిచేస్తున్నారని పమిడిముక్కల మండల పరిషత్ అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజ చెప్పారు.



మాట్లాడుతున్న కాసాని వేదసుప్రజ

పమిడిముక్కలలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలోని తన చాంబర్‌లో వైసిపి నాయకులతో కలిసి ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పామర్రు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కైలే అనిల్‌కుమార్ పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నారన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. కృష్ణాపురం రోడ్డు సమస్యపై టిడిపి నాయకుడు వర్ల కుమార్ రాజా విమర్శలు చేయటం, ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ పై ఆరోపణలు చేయటం సమంజసంగా లేదన్నారు. మండలంలోని రహదారుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ మాట్లాడుతూ వర్ల కుమార్‌రాజా తండ్రి వర్ల రామయ్య గతంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పనిచేశారన్నారు. అయినా పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు సైతం ఏమీ లేవన్నారు. పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం నిరంతరం ప్రజాసంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. నవరత్న పథకాల ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వెల్లువను తట్టుకోలేక టిడిపి నాయకులు అక్కసుతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ నిస్వార్థంగా అన్ని తరగతుల ప్రజల మేలు కోసం పనిచేస్తున్నారన్నారు. వైసిపి నాయకుడు పాతూరు చంద్రపాల్ మాట్లాడుతూ దళితుల పక్షపాతి కైలే అనిల్ కుమార్ అని చెప్పారు. దళితుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పరసా జగన్, బంద్రపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

దోపిడీకి పాల్పడేది టిడిపి వారే : వైసిపి

ప్రజాశక్తి-కోడూరు

మట్టి అక్రమ రవాణా, దోపిడీ చేసేది టిడిపి నాయకులేనని కోడూరు మండల వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ఆరోపించారు. శనివారం మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విమర్శలు చేసేటప్పుడు ఆత్మ విమర్శ చేసుకోవాలని వైఎస్‌ఆర్‌సిపి మండల పార్టీ అధ్యక్షులు పరిసే మాధవరావు తెలిపారు. మట్టి, భూదందా అన్నీ చేసేది టిడిపి నాయకులేనని విమర్శించారు. ప్రభుత్వ అధికారులు అందరూ సహకరిస్తున్నారని కార్యాలయాలు ముట్టడి, ధర్నాలు. పిలుపునివ్వడం మంచి పద్ధతి కాదన్నారు. త్వరలో ఎన్నికలు ఉన్నాయని ఎమ్మెల్యేపైన, తమ నాయకులు పైన, విమర్శ చేయటం మంచి పద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, వైసీపీ రైతు విభాగ నాయకులు కొండవీటివెంకటనారాయణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వెన్న ప్రసాద్, బీసీ సెల్ మండల అధ్యక్షులు లంకె రవి, షేక్ షాబు, పార్టీ, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి నాయకులు

స్వచ్ఛ సుందర చల్లపల్లి సేవలు అభినందనీయం : ఎంఎల్ఏ సింహాద్రి

ప్రజాశక్తి-చల్లపల్లి

చల్లపల్లిలో స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం 2,800 రోజులకు చేరుకున్న సందర్భంగా జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారి-216 వెంబడి అవనిగడ్డ



మొక్కలు నాటుతున్న సింహాద్రి రమేష్‌బాబు

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లపల్లిలో వేలాది మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్న స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యకర్తలు అభినందనీయులన్నారు. 2,800 రోజులుగా స్వచ్ఛ సుందర చల్లపల్లి కార్యక్రమం నిర్వహిస్తున్న డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్, డాక్టర్ టీ.పద్మావతి దంపతులను, స్వచ్ఛ కార్యకర్తలను ఆయన అభినందించారు. గ్రామంలో ప్రతి వీధిలో నివాశితులు స్వచ్ఛందంగా శుభ్రంగా ఉంచుకున్నప్పుడే సంపూర్ణ స్వచ్ఛత సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సుందర చల్లపల్లి సారథి డాక్టర్ డి ఆర్ కే ప్రసాద్, డాక్టర్ టి పద్మావతి, మండల పరిషత్ అధికారి చిన రత్నాలు, చల్లపల్లి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పేర్ని మాధవేంద్రరావు, స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

వసతి గృహంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

చల్లపల్లి బాలికల వసతి గహ సంక్షేమశాఖాధికారిణి కె.లక్ష్మి

ప్రజాశక్తి-చల్లపల్లి

ప్రభుత్వ వసతి గృహంలో బాలికలను చేర్పించాలని వసతి గృహ సంక్షేమ అధికారిణి కె.లక్ష్మి తల్లిదండ్రులకు సూచించారు. ఐదు నుంచి పదో తరగతి వరకు చదివే బాలికలు చేరటానికి అర్హులని పేర్కొన్నారు.




వసతి గృహంలో పదో తరగతి బాలికలకు నైపుణ్యం గల ఉపాధ్యాయులతో ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలిపారు. బాలికలకు వర్క్ బుక్, స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించబడతాయని తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణ సాధించిన ప్రతి విద్యార్థికి కార్పొరేట్ కళాశాలలో అవకాశం కల్పిస్తామని వివరించారు. ప్రతినెలా వసతి గృహంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించబతాయని తెలిపారు. ప్రభుత్వ నిధుల లభ్యతను బట్టి చెప్పులు, బూట్లు, స్కూలు బ్యాగులు, చాపలు స్టేషనరీ ఇతర సామాన్లు సరఫరా చేస్తారని తెలిపారు. వసతి గృహంలో ప్రవేశం కోరేవారు బాలికల ఆధార్ కార్డు, తల్లిదండ్రుల జిరాక్స్ కాపీ, తల్లిదండ్రు రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీ, బాలికల మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని కోరారు.

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంజెండ్ర గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గతేడాది పదో తరగతిలో ప్రథమ స్థానం పొందిన షేక్ మోబీనాకు బంగారు పతకం, ప్రశంసా పత్రం, రూ.3000 నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ స్థానం పొందిన డిస్పూర్తికి సిల్వర్ పతకం, ప్రశంసా పత్రం, రూ.2000, తృతీయ స్థానం పొందిన డి.అభిలాష్‌కు కాంస్య పతకం, ప్రశంసా పత్రం, రూ.1000 నగదు బహుమతులను గ్రామ సర్పంచ్ రెమల్లి తాతబ్బాయి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జే.రాజేష్, విద్యార్థుల తల్లదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

జీవో 117 రద్దుకు సహకరించండి

గన్నవరం ఎంఎల్ఏ కార్యాలయంలో ఫ్యాప్టో వినతిపత్రం

ప్రజాశక్తి-గన్నవరం

రాష్ట్రంలో చేపడుతున్న విద్యారంగ సంస్కరణల నేపథ్యంలో ఎదురవుతున్న సమస్యలు, అధికారుల వైఖరితో పాటు, పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జీవో 117ను రద్దు చేయాలని కోరుతూ గన్నవరం ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీకి ఉపాధ్యాయులు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఫ్యాప్టో నాయకులు సాగర్ మాట్లాడుతూ బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలనీ, ఉద్యోగోన్నతులను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలనీ, సిపిఎస్‌ను రద్దు చేయాలనీ, పిఆర్‌సి, ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలనీ, చట్టబద్ధమైన 12వ పిఆర్‌సిని వెంటనే నియమించాలనీ, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల ఐదో తేదీ నుంచి సెప్టెంబర్ ఒకటో తేదీ వరకూ 8 అంచెల విధానంలో ఉద్యమించాలని రాష్ట్ర శాఖ తీర్మానించిన విషయం తెలిసిందే. రెండో కార్యాచరణలో భాగంగా గన్నవరం శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్‌కు ఫ్యాప్టో గన్నవరం శాఖ తరఫున ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రాన్ని ప్రతినిధికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాసాగర్, మండల బాధ్యులు ఆనంద్, సజ్జనరావు, శ్రీధర్, కృష్ణారావు, రవి, సురేష్, యుటిఎఫ్ బాధ్యులు రవిబాబు, వరప్రసాద్, రాజబాబు, శివప్రసాద్, రాధాకృష్ణ, జ్ఞానానందం, ఎపిటిఎఫ్ నాయకుడు సప్తగిరి, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సమాఖ్య బాధ్యులు నాగరాజు పాల్గొన్నారు.

టిడిపి పద్మశాలి సంఘం జిల్లా కన్వీనర్‌గా వసంతకుమార్

ప్రజాశక్తి-ఉయ్యూరు



తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితిలో భాగంగా కృష్ణాజిల్లా పద్మశాలి కన్వీనర్‌గా గోలి వసంత కుమార్‌ను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ కింజారపు అచ్చెన్నాయుడు నియమించారు. ఈ సందర్భంగా గోలి వసంత్ కుమార్ మాట్లాడుతూ తనను పద్మశాలి జిల్లా కన్వీనర్‌గా నియమించిన తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ , రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర, పెనమలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవిబి రాజేంద్రప్రసాద్, పద్మశాలి రాష్ట్ర కన్వీనర్ మామిడి దేవేంద్రనాథ్, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల్, జీవి నాగేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి తనవంతుగా కృషిచేస్తానన్నారు.

16 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవాభవనంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ శిబిరంలో 16మందికి కంటి పరీక్షలు జరుపగా 12 మందికి ఆపరేషన్ అవసరమని వైద్యులు నిర్ధారణ చేశారు. వీరందరికి మంగళవారం ఉదయం 6 గంటలకు బొమ్ములూరు లయన్స్ హాస్పిటల్‌లో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్ బాలాజీ, ట్రెజరర్ ఎ.ఫణిగోపాల్, టిఎస్‌టిలు, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

పుస్తకాల పేరుతో కార్పొరేట్ దోపిడీ : ఎస్ఎఫ్ఐ

గన్నవరం : గన్నవరంలోని ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు, పుస్తకాలు, యూనిఫాం దుస్తుల పేరుతో వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి చిల్లర రాజేష్ తీవ్రంగా ఖండించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యా హక్కు చట్ట ప్రకారం 42 ఆర్టికల్ ప్రకారం పాఠశాల పరిధిలో ఎలాంటి అమ్మకాలు చేయకూడదనే చట్టం ఉన్నా సరే, స్థానిక విద్యాసంస్థలు అన్యాయంగా వేలకు వేలు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. వీటిని పట్టించుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రాథమిక విద్య చదివే పిల్లలకు కూడా రూ.5000 నుంచి రూ.8000 వకూ వసూలు చేయడం చూస్తే ఇది విజ్ఞానాన్ని పంచే పాఠశాలల లేక విద్యార్థుల తల్లిదండ్రులు రక్తాన్ని ధన రూపంలో పీల్చే విద్యాసంస్థలో అర్థం కావడం లేదని విమర్శించారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

మచిలీపట్నం రూరల్ :. మచిలీపట్నం మండలం ఎస్ ఎన్ గొల్లపాలెం గ్రామంలో ఇటీవల మరణించిన యార్లగడ్డ నరసింహ కుటుంబానికి వైఎస్సార్ భీమా రూ.లక్ష మంజూరయ్యింది. తక్షణ సాయం కింద శనివారం రూ.10వేలును ఆయన భార్య యార్లగడ్డ. శివలక్ష్మికి అందజేశామని మాజీ సర్పంచ్ మట్టా మోహన నాంచారయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ మహేష్, గృహ సారథులు లుక్కా.వెంకట దాసు, అంకెం. నాగమల్లేశ్వరరావు, వాలంటీర్ కనుమూరి. ధనలక్ష్మి పాల్గొన్నారు.





బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు

విఎంసి కమిషనర్ దినకర్ హెచ్చరిక

ప్రజాశక్తి - విజయవాడ : క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా విజయవాడ నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణకు ప్రజలంతా సహకరించాలని, హోటళ్లు, వ్యాపార వాణిజ్య కార్యాలయాల నిర్వాహకులు, ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. స్థానిక 26వ డివిజన్ సాంబమూర్తి రోడ్డు, అల్లూరి సీతారామరాజు వంతెన దగ్గర స్థానిక ప్రజలు కాలువలో చెత్త వేయడం గమనించి కమిషనర్ వారిని హెచ్చరించి శానిటరీ ఇన్ స్పెక్టర్‌ను జరిమానా విధించాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడైనా రోడ్లపై చెత్త వేస్తే వారికి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. అలాగే చెత్త వేస్తున్న ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల వద్ద నుండి తడి, పొడి చెత్త వేర్వేరుగా స్వీకరించాలని, ఆ విధంగా అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్యం లోపిస్తే సంబంధిత అధికారులపై కటిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో శానిటరీ ఇన్ స్పెక్టర్స్ జక్కుల ప్రశాంతి కుమారి, ఆర్.రామ కష్ణ ప్రసాద్, శానిటరీ సెక్రెటరీలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

19 వరకు రేషన్ సరుకుల సరఫరా

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలోని రేషన్ కార్డు దారులందరికీ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే నిత్యావసర సరుకులను జూన్‌కు సంబంధించి ఈనెల 19వ తేదీ వరకు పంపిణీ చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని రేషన్ కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. చౌక ధరల దుకాణ డీలర్లు, ఎండియు ఆపరేటర్లు సోమవారం వరకు సరుకులు పంపిణీ చేయాలని కోరారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్య

'జగనన్న ఆణిముత్యాలు'లో మల్లాది విష్ణు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలనే ధ్యేయంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసన సభ్యులు మల్లాది విష్ణు వర్ధన్ అన్నారు. విద్యారంగానికి కోట్లాది రూపాయల నిధులను కేటాయించి గ్లోబల్ ఎడ్యుకేషన్ అందించాలనే ఉద్దేశంతో విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిందన్నారు. నగరంలోని సిద్దార్థ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో శనివారం జరిగిన "జగనన్న ఆణిముత్యాలు" జిల్లా స్థాయి సన్మాన కార్యక్రమంలో మల్లాది విష్ణుతోపాటు మాజీ మంత్రి, పశ్చిమ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థులకు అవార్డులు, పురస్కారాలు అందించేందుకు ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలతో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఎంఎల్‌ఎ వెలంపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనుపరచిన విద్యార్థులను జగనన్న ఆణిముత్యాల ద్వారా నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు, తల్లిదండ్రులను సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. విద్య ద్వారానే అభివద్ధి సాధ్యమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి భావించి విద్యారంగంలో పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. నాడు నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఉన్నత స్థితికి తీసుకువచ్చారని తెలిపారు.



నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తరగతి గదిలో ఫ్యాన్స్, లైట్లు, ఫర్నిచర్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించారన్నారు. ర్యాంకులు సాధించడంలో ప్రైవేట్ పాఠశాలలతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.15 వేలు, ప్రతిభ పురస్కారానికి పదో తరగతి పరీక్షల్లో 27 మంది, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 15 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్, జిల్లా విద్యాశాఖ అధికారి సీవి రేణుక, ఏపీ భట్రాజ్ కార్పొరేషన్ చైర్మన్ కె. గీతాంజలి దేవి, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బండి పుణ్యశీల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జమల పూర్ణమ్మ, గిరిజన సంక్షేమ అధికారి ఎం. రుక్మాంగదయ్య, డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శ్రీశైలజ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బి. ప్రవళిక పాల్గొన్నారు.

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా 20 నుండి సిపిఐ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ

సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా సమితి సమావేశం జి.కోటేశ్వరరావు అధ్యక్షతన శనివారం విజయవాడ దాసరి నాగభూషణరావు భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్ పాల్గొన్నారు. ఈనెల 23న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీలు నిర్వహించనున్న సమావేశం జయప్రదం కావాలని నేతలు ఆకాక్షించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన గత 4 ఏళ్లలో ఆస్తి, నీటి, చెత్త పన్నులను పెంచడమేగాక, 8 సార్లు విద్యుత్ చార్జీలను పెంచి, దాదాపు రూ.50 వేల కోట్ల పెనుభారాన్ని ప్రజలపై మోపిందన్నారు. ఇప్పుడు స్మార్ట్‌మీటర్ల పేరుతో మరో దోపిడీకి తెరతీసిందన్నారు. ప్రజలపై విద్యుత్ చార్జీలు, ట్రూఅప్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు వంటి భారాలు విరమించుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని, అందుకు సిద్ధం కావాల్సిందిగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పెంచిన విద్యుత్ చార్జీలు, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా ఈనెల 20 నుండి 25వ తేదీ వరకు జిల్లాల్లో వివిధ స్థాయిల్లో జరిగే రౌండ్‌టేబుల్ సమావేశాలు, చర్చావేదికలు, సదస్సులు జయప్రదం చేయాలని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులకు వినతిపత్రాలు సమర్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి సి.హెచ్ కోటేశ్వరరావు, ఎన్‌టిఆర్ జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్ తదితరులు మాట్లాడారు.

'సెంట్రల్'లో పర్యటన

ప్రజాశక్తి - విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గ శాసన సభ్యులు మల్లాది విష్ణు, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్, తహశీల్దారు, 31వ డివిజన్ కార్పొరేటర్ పెనుమత్స శిరీష శనివారం నగరంలో పర్యటించారు. సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో గల కాల్వగట్లు, ఇరిగేషన్ స్థలాల సమస్యపై చర్చించారు.

ఐటిఐ కౌన్సెలింగ్‌లో రెండోరోజు 70 సీట్లు భర్తీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : 2023 – 2024 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎన్‌టిఆర్ జిల్లాలోని ఐటిఐ కళాశాలల్లో ప్రవేశానికి సంబందించి నిర్వహిస్తున్న కౌన్సిలింగ్‌లో రెండవరోజు శనివారం జిల్లా వ్యాప్తంగా వివిధ ఐటిఐల్లో 70 సీట్లను భర్తీ చేసినట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్, కన్వీనర్ ఎం.కనకారావు తెలిపారు. కౌన్సిలింగ్‌కు సంబంధించి మొత్తం 211 మంది అభ్యర్థులకు కాల్ లెటర్లు పంపగా, 106 మంది హాజరయ్యారని వీరిలో 70 మంది వివిధ ట్రేడ్‌లలో సీట్లు తీసుకున్నారని తెలిపారు. అలాగే ఈనెల 16, 17 తేదీలలో కౌన్సిలింగ్‌లో సీటు రాని విద్యార్థులు, అనివార్య కారణాల వల్ల కౌన్సిలింగ్‌కు హాజరుకాని అభ్యర్థులు ఈనెల 18వ తేదీన జరిగే కౌన్సిలింగ్‌లో హాజరుకావాలన్నారు. అన్ని కేటగిరిలకు చెందిన అభ్యర్థులు ఉదయం 8 గంటల నుండి జరిగే కౌన్సిలింగ్ నందు హాజరుకావాలని తెలిపారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకున్న వారు సంబంధిత ధృవీకరణ పత్రాలతోపాటు 10వ తరగతి మార్కుల జాబితా, టిసి, కుల ధృవీకరణ పత్రం, తీసుకుని హాజరుకావాలన్నారు. కౌన్సిలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకుని రావాలన్నారు. సర్టిఫికెట్లు తీసుకుని రాని వారు కౌన్సిలింగ్‌కు అనర్హులన్నారు. వివరాలకు 0866 – 2475575 ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

'ఆణిముత్యాలు' తయారు కావాలి

కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడి ఫలితాలు బాగా వస్తున్నాయని అన్నారు. గతంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో తమ పిల్లలు చదువుతున్నారని తల్లిదండ్రులు గర్వంగా భావించే వారిని, కానీ పరిస్థితులు మారాయని, ప్రభుత్వ పాఠశాలల్లో సీటు కోసం ఉన్నత స్థాయిలో సిఫార్సులు చేయించుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు మీరే అంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదివి వద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మరువరాదని సూచించారు. నగర మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ధృటుగా ప్రభుత్వం అభివద్ధి చేసిందన్నారు. పిల్లలు పనికి కాదు బడికి వెళ్లాలనే ఉద్దేశంతో అమ్మ ఒడి అమలు చేస్తోందన్నారు. ముడా చైర్ పర్సన్ నాగలక్ష్మి దుర్గ భవానీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. తొలుత డీఈవో తహెరా సుల్తానా జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం వివరాలు, విద్యాశాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు వివరించారు. ఈకార్యక్రమంలో గూడూరు, కృత్తివెన్ను జడ్‌పిటిసి సభ్యులు సురేష్ రంగబాబు, ఎం. రత్నకుమారి, పెడన ఏఎంసీ చైర్ పర్సన్ చారుమతి, జడ్పీ సీఈవో జ్యోతిబసు, ఒకేషనల్ విద్య అధికారి రాజేంద్రప్రసాద్, సర్వ శిక్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శేఖర్, డిటిడబ్ల్యుఓ పి.దూర్జటి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ శ్రీనివాసరావు, ఉప విద్యాశాఖ అధికారి యువి సుబ్బారావు, ఎంఇఒ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రపై త్వరలో చర్చ

గౌహతి, షిల్లాంగ్, చిరపుంజి, గ్యాంగ్‌టాక్, కోల్‌కతా తదితర ఆరు నగరాల్లో పర్యటించి వాటిల్లో అమలు చేస్తున్న పాలనా విధానాలు, ప్రజలకు అందిస్తున్న వివిధ సేవలు తదితరాలను పరిశీలించినట్లు తెలిపారు. చారిత్రక నగరమైన కోల్‌కతాలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించినట్లు చెప్పారు. మంచినీటి సరఫరా, ప్లాస్టిక్ నిషేధం తదితరాలను ఆయా నగరాల్లో అమలు చేస్తున్న తీరును, అక్కడి పాలకవర్గాలు, అధికారుల అనుభవాలు, అలాగే విఎంసిలో అమలు చేస్తున్న విధానాలపై ఒకరి అనుభవాలను ఒకరికొకరు తెలుసుకున్నట్లు చెప్పారు. హిల్ ఏరియాల్లో నగరపాలన, వారి జీవన విధానాన్నీ పరిశీలించారని వివరించారు. వాతావరణ కాలుష్యంతోపాటు ఎంతో ప్రమాదకరమైన ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన రావాలన్నారు. వెంకట సత్యనారాయణ, ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి) మాట్లాడుతూ అస్సాం రాజధాని గౌహతిలో బ్రహ్మపుత్రా నది నీటిని శుద్ధి చేసి అక్కడి ప్రజలకు సరఫరా చేస్తున్న విధానాన్ని పరిశీలించామన్నారు. షిల్లాంగ్ పట్టణంతోపాటు ఇదే ప్రాంతంలోని 500 గడపలు కలిగిన 'సిలుగుడి' గ్రామంలో కార్మికులుండరని, సైడ్ డ్రైన్లు ఉండవని అన్నారు. ఆ గ్రామస్తులే పారిశుధ్య నిర్వహణ ఎవరికి వారే సొంతంగా చేసుకుంటారన్నారు. గ్యాంగ్‌టక్‌లో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించారని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే రూ.5 వేలు జరిమానా విధిస్తారని చెప్పారు. 144 డివిజన్లు ఉన్న కోల్‌కతా నగరంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించినట్లు చెప్పారు.

తహశీల్దార్ కార్యాలయ ముట్టడి భగ్నం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ నియోజకవర్గంలో సాగుతున్న మట్టి మాఫియా ఆగడాలను అరికట్టాలని కోరుతూ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ నిర్వహించ తలపెట్టిన నాగాయలంక తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేశారు.


బుద్ధప్రసాద్‌ను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

శనివారం అవనిగడ్డలోని బుద్ధ ప్రసాద్ ఇంటి వద్ద నుండి కార్యకర్తలతో కలిసి నాగాయలంక బయలుదేరగా ఇంటి బయటే పోలీసులు అడ్డుకున్నారు.

టిడిపి నేత బుద్ధప్రసాద్ అరెస్ట్ : వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల

అవనిగడ్డ, చల్లపల్లి సిఐలు జి.శ్రీనివాస్ కుమార్ నేతృత్వంలో పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. దీంతో బుద్ధ ప్రసాద్ బయటికి రాగానే అడ్డు కోగా, పోలీసులకూ, టిడిపి కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. దీనితో కార్యకర్తలను లాగేసి బుద్ధ ప్రసాద్‌ను పోలీసులు బలవంతంగా వాహనంలోకి ఎక్కించారు. అయినప్పటికీ కార్యకర్తలు వాహనానికి అడ్డంగా పడుకోవడంతో పాటు వాహనాన్ని కదలకుండా బైఠాయించారు. కార్యకర్తలను పక్కకు లాగేసి బద్ధ ప్రసాద్‌ను కోడూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వద్ద పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు బుద్ధ ప్రసాద్ ను తక్షణమే విడుదల చేయాలంటూ డిమాండ్‌చేశారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

పోలీసులు అడ్డుకోవటం దుర్మార్గం : బుద్ధప్రసాద్

ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గాంధీ మార్గంలో నిరసన తెలియజేస్తామంటే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజా రక్షకులుగా ఉండాల్సిన పోలీసులు ఇలా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న వారిని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా పేర్కొన్నారు. అవనిగడ్డలో డాక్టర్ శ్రీహరి హత్య కేసును చేధించడంలో విఫలమైన పోలీసులు ఇలా తమబోటి వారిపై ప్రతాపం చూపడం సిగ్గుచేటని మండిపడ్డారు. తనను అరెస్టు చేసినా ఉద్యమం ఆగదని ప్రజా ఉద్యమం కొనసాగుతుందన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు ఆశీస్సులతో జగనన్న కాలనీల పేరుతో కడవకొల్లు నరసింహారావు ఆధ్వర్యంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని విమర్శించారు. దివిసీమలో మట్టి, ఇసుక, సహజ వనరులను దోచేస్తూ అధికార పార్టీ నాయకులు అక్రమ దందాలకు పాల్పడుతున్నారన్నారు. బావ దేవరపల్లిలో మట్టి దందాను తాను ప్రత్యక్షంగా చూశానన్నారు. ఎమ్మార్వో సహకరిస్తున్నారన్నారు.

30న మహాధర్నాను జయప్రదం చేయండి

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు

ప్రజాశక్తి - గుడివాడ

రైతాంగ సమస్యల పరిష్కారానికై ఈనెల 30వ తేదీన విజయవాడలో జరగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని



మాట్లాడుతున్న వై.కేశవరావు

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు కోరారు. గుడివాడలోని సంఘ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది, ఈ ఏడాదిలో వచ్చిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విత్తనం నుండి విక్రయం వరకు రైతు భరోసా కేంద్రాలు చూసుకుంటాయని చెప్పినప్పటికీ మిల్లర్లు, వ్యాపారుల పెత్తనమే కొనసాగి రైతాంగం నానా అవస్థలు పడ్డారన్నారు. ఈ ఏడాదైనా రైతాంగాన్ని ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ నెల 30వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ లో మహా ధర్నా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇన్పుట్ సబ్సిడీ పంటల భీమా, వడ్డీ రాయితీ, పంటల మద్దతు ధరలు, సాగునీటి ప్రాజెక్టులు, భూ సమస్యలు, ఉద్యాన పంటలు, విత్తనాలు, పాడి రైతులు, ఉచిత విద్యుత్, సహకార సంఘాలు, కౌలు రైతుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, నాయకులు కొలుసు శ్రీమన్నారాయణ, అన్నే సుబ్బారావు, లంకదాసుల అజయ్ ఘోష్, ఎం శివరామకష్ణ ప్రసాద్, సొంఠి ఉమామహేశ్వరరావు, సిహెచ్ శ్రీహరి, కష్ణారావు, పి ప్రసాద్, నీలం మురళీకష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా సభలు నిర్వహిస్తే చర్యలు : డిఎస్‌పి


ప్రజాశక్తి-అవనిగడ్డ

సబ్ డివిజన్లో అనుమతి లేకుండా సభలు, సమావేశాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని డి.ఎస్.పి మురళీధర్ తెలిపారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని అవనిగడ్డ, చల్లపల్లి, మోపిదేవి, నాగాయలంక, కోడూరు, ఘంటసాల మండలాల పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ ఈనెల 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు అమల్లో ఉందని తెలిపారు. అనుమతి లేకుండా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రక్తదానం అభినందనీయం : ఆర్‌కె

ప్రజాశక్తి-గుడివాడ

అత్యవసర పరిస్థితిల్లో రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన గుడివాడ పట్టణ ఆర్.కె వారియర్స్‌ను జనసేన



నాయకులు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అభినందించారు. శనివారం స్థానిక ఏరియా అసుపత్రిలో నాగవరప్పాడుకు చెందిన షేక్ మస్తాన్‌కు శాస్త్ర చికిత్సకు అవసరమైన ఎ పాజిటివ్ రక్తాన్ని ఆర్‌కె వారియర్స్ మెండ కరుణ్, గంగాధర్ అందజేశారు. ఈ సందర్భంగా జనసేన ఆర్‌కె మాట్లాడుతూ ఏరియా అసుపత్రిలో చిక్సిత పొందుతున్న షేక్ మస్తాన్ కుటుంబ సభ్యులు ర్తకం కావాలని తనకు ఫోను చేశారన్నారు. తన మిత్రులు మెండ కరుణ్, గంగాధర్‌లు అడిగిన వెంటనే రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని నిలబెట్టిన వారు అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నూనె అయ్యప్ప, చరణ్ తేజ్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవాభవన్‌లో శనివారం గవిర్నేని(సజ్జా) లలితకుమారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారంతో 60మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. భోజనాలు అనంతరం అందరికి చల్లని ఐస్క్రీమ్‌లు కూడా అందజేశారు. ఈ సంవత్సరంలో ప్రతి నెలా 60 మంది చొప్పున మొత్తం 720 మందికి వారి కుటుంబ సభ్యులు సహకారంతో గుడ్లవల్లేరు లయన్స్ ఆధ్వర్యంలో అన్నదానం జరిపించారన్నారు. లలితకుమారి ఆత్మకు శాంతి చేకూరాలని లయన్స్ క్లబ్ సభ్యులు, పిఎస్‌టిలు కోరారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

విద్యుత్ ఛార్జీలపై మాట తప్పిన జగన్ : సిపిఎం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రభుత్వం విద్యుత్తు సర్దుబాటు ఛార్జీల పేరుతో మూడు రకాల పోట్లు పొడిచిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్‌లపై షాక్‌లు ఇస్తున్నాయని సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం విమర్శించారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీలు వసూలు వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలపై సర్దుబాటు చార్జీల పేరుతో వసూలను వెంటనే నిలిపేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ ఈనెల విద్యుత్తు బిల్లులు చూడగానే షాక్ కొట్టిందని, పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారన్నారు. అదనంగా వసూలు చేస్తున్న చార్జీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు స్మార్ట్ మీటర్ల పేరుతో 120 నెలల పాటు నెలకి రూ.150 చొప్పున ప్రతి కనెక్షన్ కి రూ.13 వేలు భారం ఈ ప్రభుత్వం రాబోయే కాలంలో వేయనుందన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ గత సంవత్సరం కరెంటు చార్జీల పేరుతో రూ.1400 కోట్లు ప్రజలపై భారం మోపిందన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ మాట్లాడుతూ ఈనెల బిల్లుతో 2014లో వాడుకున్న కరెంటుకు మళ్ళీ యూనిట్‌కు 20 పైసలు చొప్పున, 2021 మే నెలలో కూడిన విద్యుత్ యూనిట్ కి మరో 20 పైసలు చొప్పున, 2023 ఏప్రిల్ నెలలో ఉపయోగించిన కరెంటుకి 40 రోజులు చొప్పున కలిపి మొత్తం యూనిటీ 80 పైసలు చొప్పున జనం నెత్తిన బండ వేశారన్నారు. ఎన్నికల ముందు కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన సిఎం జగన్ ఇప్పుడు ఎడా పెడ ఛార్జీలు పెంచుతూ ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు సిహెచ్. జయరావు, ఎండి యూనస్, గుమ్మడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేలేరు లింగం చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

బాపులపాడు మండలం వేలేరు గ్రామం బీసీ కాలనీ వద్ద ఉన్న లింగం చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఇరిగేషన్ శాఖ వారి అనుమతులు లేకపోయినా గత వారం రోజుల నుంచి ఇళ్ల స్థలాలు, వెంచర్లకు భారీ ఎత్తున మూడు పొక్లెయిన్లు, 25 ట్రాక్టర్లతో మట్టి తవ్వకం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకుల ముసుగులో ఇద్దరు వ్యక్తులు చేస్తున్న మట్టి దందా ఇది అని గ్రామస్తులు



బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు కన్నెత్తి చూడటం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. శనివారం ఉదయం అధికారులు వచ్చి మట్టి తవ్వకాలు ఆపాలని కోరినా సాయంత్రం ఏడు గంటల వరకు కూడా యథేచ్ఛగా మట్టి తవ్వకాలుజరిపారు. హనుమాన్ జంక్షన్ ఏరియాలో 100 ఎకరాల్లో నిర్మిస్తున్న భారీ వెంచర్‌కు ఈ మట్టిని తరలిస్తున్నట్లుగా స్థానికులు చెబుతున్నారు. ఎమ్మెల్యే పేరును అడ్డం పెట్టుకుని ఈ మట్టి దందాలకు తెరతీశారని విమర్శిస్తున్నారు.

బిసిలంతా ఐక్యంగా గళ మెత్తాలి : కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనపై బీసీ కులాలన్నీ ఏకతాటిపై కొచ్చి ఈ ప్రభుత్వానికి కట్టడి చేసేలా గళ మెత్తాలని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. స్థానిక పార్లమెంట్ కార్యాలయంలో రాష్ట్ర బిసి



మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించిన బీసీ సాధికార సంఘాల సమావేశంలో కొల్లు రవీంద్ర, మాజీ పార్లమెంట్ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు మాట్లాడారు. తొలుత ఉప్పల అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం పాటించారు. లంకె నారాయణ ప్రసాద్ , ఫణి కుమార్, బత్తిన దాస్,కొసగాని శ్రీనివాసరావు , దళిపార్తి ప్రసాద్, సొంటి శివరామకృష్ణ ప్రసాద్, ఆముదాలపల్లి గోపాలకృష్ణ,కోమటి శ్రీనివాసరావు, గానుగుల రాము, చండిక హరిబాబు, చాగంటి పాటి కృష్ణ , నేరుసు కాశీ విశ్వనాథం, రేవు గోపాలకృష్ణ, గోకుల శివ, పామర్తి కిషోర్ బాబు, పామర్తి నరేష్, పామర్తి వినయ్, చిన్నాపురం సర్పంచ్ కాగితా గోపాలరావు పాల్గొన్నారు.

రేపు వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

ప్రజాశక్తి-గన్నవరం

ఆంధ్రప్రదేశ్ క్రీడా పాఠశాలలో ప్రవేశం కోసం గన్నవరం మండలంలో నిర్వహించాల్సిన వ్యాయామ సామర్థ్యం పరీక్షలకు సంబంధించి ఎంపిక కమిటీ చైర్మన్, మండల పరిషత్ అధికారి ఇ.సత్య కుమార్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 10 గంటలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవాని అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. మండలంలోని అన్ని పాఠశాలల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని పీ.డీ ధనియాల నాగరాజు కోరారు.

అండర్-19 చదరంగం పోటీల్లో వైష్ణవి ముందంజ



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని ఇందిరా గాంధీ మున్సిపల్ కాంప్లెక్స్ మూడో అంతస్తు, నలంద డిగ్రీ కాలేజీలో రాష్ట్రస్థాయి అండర్ 19 బాలికలు ఫీడ్ రేటింగ్ చదరంగం పోటీలు మూడవ రోజు, శనివారం ఆరవ రౌండు ముగిసేసరికి గుంటూ రు జిల్లా సీడెడ్ క్రీడాకారిణి ఉమెన్ క్యాండిడేట్ మాస్టర్ చిన్నం వైష్ణవి ముందంజలో ఉంది. ఆరు రౌండకి ఆరు పాయింట్స్ సాధించింది. రెండవ సీడ్ ఎన్టీఆర్ జిల్లా క్రీడాకారిణి శర్వాణి చీదెళ్ళ 5/6, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన పని శెట్టి ధరణి పై గెలుపొందగా, మూడో సీడ్ క్రీడాకారిణి నెల్లూరుకు చెందిన ఎరీనా ఫిడే మాస్టర్ జి హిమ తేజస్విని 5/6, కష్ణా జిల్లాకు చెందిన ఆర్ శివ శరణ్య నాయుడు పై గెలుపొందింది. ఈ విధంగా బాలికలు చదరంగం పోటీలు రసవత్తరంగా జరుగు తున్నాయని నలంద డిగ్రీ కాలేజ్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వరావు తెలిపారు. శనివారం పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న పెట్రోలియం స్పెషలిస్ట్ పంచుమర్తి శ్రీనాథ్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అక్బర్ బాషా మందుల రాజీవ్ , టోర్నమెంట్ మేనేజర్ ఆదూరి సురేష్ బాబు పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- వత్సవాయి : మండలంలోని డబ్బాకు పల్లి గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరానికి 150 మందికి పైగా గ్రామస్తులు పాల్గొన్నారు. మరికొందరికి బిపి, షుగర్, పరీక్షలు చేశారు. ఎక్రేలు, స్కానింగ్లు తీశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొట్టే నాగేశ్వరావు, పాస్టర్ ఆనందరావు, గుడ్డేటి సుందర సుదర్శన్, తిమోతి, గ్రేస్ సమస్త సిబ్బంది పాల్గొన్నారు

బిఆర్ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని మూలపాడు ఎసీఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో డాక్టర్ అంబేద్కర్ ట్రోఫీ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నీ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, ఎసీపీ రవికిరణ్, కోలా ప్రసాద్, దాసరి సువర్ణరాజు, కోకా రమేష్ లు, ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. కలెక్టర్ బ్యాటింగ్ చేయగా, ఎసీపీ రవికిరణ్ కాసేపు బౌలింగ్ చేశారు. ఆ తర్వాత కలెక్టర్ బౌలింగ్ వచ్చిన సమయంలో ఎసీపీ బ్యాటింగ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు రెవిన్యూ, పోలీసు, మున్సిపల్ కార్పోరేషన్, ఎస్సీ కార్పోరేషన్, డాక్టర్స్, మీడియా టీంలు ఈ టోర్నీలు తలబపడు తున్నాయని తెలిపారు. వీరంతా ఎప్పుడూ వత్తి రిత్యా బిజీగా ఉంటారని, అటువంటి వారంతా కలిసి ఇలా ఆటవిడుపుగా క్రికెట్ ఆడటం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. బి.ఆర్. అంబేద్కర్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించేందుకు ముందుకు వచ్చిన కోలా ప్రసాద్, దాసరి సువర్ణరాజులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మ్యాచ్ వివరాలు : అనంతం జరిగిన క్రికెట్ టోర్నీలో పోలీసు మీడియా టీం కు కలెక్టర్ టాస్ వేయగా, ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్, ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందనలు తెలిపారు. కలెక్టర్ కుచెందిన రెవిన్యూ, కార్పోరేషన్ మ్యాచ్ కు ఎసీపీ రవికిరణ్ టాస్ వేశారు. ఇక రెండు గ్రౌండ్స్ లో జరిగిన మ్యాచ్ లలో ఒకటి ఏకపక్షంగా జరగ్గా, రెండోది మాత్రం విజయం చివరి వరకు ఇరు జట్ల మధ్య దోబూచులాట ఆడింది. బి గ్రౌండ్ లో మీడియా జట్టుపై పోలీసు టీం ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన పోలీసు టీం నిర్ణీత 20ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 184 పరుగులు చేసింది. 185 విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన మీడియా టీం 8వికెట్ల నష్టానికి 89పరుగులు మాత్రమే చేసి ఓటమి చెందింది. మరో గ్రౌండ్ లో జరిగిన మ్యాచ్ రెవిన్యూ టీం టాస్ గెలిసి బ్యాటింగ్ ఎంచుకోగా, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్



టీం బౌలింగ్‌కు దిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన రెవిన్యూ టీం 17.1 ఓవర్లలో 79 పరుగులకే ఆలౌట్ అయ్యింది. 80 పరుగుల విజయ లక్ష్యంతో బరిలో దిగిన కార్పోరేషన్ టీం 14.4 ఓవర్లలో 78 పరుగులకు ఆలౌట్ అయ్యి కేవలం ఒక్క పరుగు తేడాతో ఓటమి చవి చూసింది. ఈ రెండు టీం ల మధ్య విజయం దోబూచులాడినా ఉత్కంఠ రేపినా చివరికి రెవిన్యూ టీం గట్టెక్కింది.

19,20 తేదీల్లో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి ఎంపికలు

ప్రజాశక్తి-మైలవరం : ఈ నెల 19,20 తేదీల్లో స్థానిక డాక్టర్.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ పాఠశాలలో కడపలోని స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశానికి ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.లక్ష్మి కుమారి ఒక ప్రకటనలో తెలిపారు.మండల స్థాయిలో జరిగే ఈ ఎంపికలు ఉదయం 9 గంటల నుండి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.రవికుమార్ పర్యవేక్షణలో జరుగనున్నాయన్నారు. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఆగస్టు 1 -2014 నుండి 2015 -31 జులై మధ్య జన్మించి ఉండాలని,5వ తరగతి చదివే విద్యార్థులు ఆగస్ట్ 1 -2013 -జులై 31-2014 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు.ఎంపికలో పాల్గొనదలచిన వారు వారి స్టడీ సర్టిఫికెట్, జనన దవీకరణ పత్రము,ఆధార్ కార్డుల నకళ్ళతో హాజరు కావాలని ఎంపీడీఓ లక్ష్మికుమారి కోరారు.

మింత్ర షోరూంలో ఎండ్ ఆఫ్ సేల్ ప్రారంభం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మింత్రా షోరూం నందు ఎండ్ ఆఫ్ రిజన్ సేల్ ప్రారంభమైందని సంస్థ ప్రతినిధి రాజేష్ . కె. ఒక ప్రకటనలో తెలిపారు.ఆరు వేలకు పైగా దేశీయ, అంతర్జాతీయ, 2డిసి బ్రాండ్ లు ఎన్నో ఉన్నాయని తెలిపారు. ఫ్యాషన్, సౌందర్యం, జీవన శైలి ప్రొడక్ట్ ఐటమ్స్ ఉన్నాయని తెలిపారు.వినియోగదారులు గరిష్ట విలువలతో అద్భుతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది అన్నారు. ఎండ్ ఆఫ్ సేల్ లో భాగంగా ప్రత్యేక ఆఫర్స్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ వినియోగించు కావాలని తెలిపారు.

ఐదు లక్షల సెల్టోస్ కార్ల విక్రయాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కియా ఇండియా సంస్థ కేవలం 46 నెలల్లో ఐదు లక్షల సెల్టోస్ వాహనాలు విక్రయాలు జరిగాయని కియా సంస్థ ప్రతినిధి రాంకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.బెస్ట్ సెల్లింగ్ ప్రీమియం ఎస్ యూ వి కార్స్ ప్రారంభించి కేవలం 46 నెలలు అయిందని అన్నారు.అత్యధిక ఫీచర్స్, మెరుగైన సామర్థ్యం, శ్రేణిలో ప్రముఖ కనెక్టివిటీ , భవిష్య డిజైన్ తో ఆటో మోటివ్ పరిశ్రమలో అగ్రగామిగా వుందని అన్నారు. రానున్న కాలంలో మరింత అభివద్ధి జరుగుతుందని అన్నారు.

చలివేంద్రాల్లో మంచినీళ్లు ఏర్పాటు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -తిరువూరు : ఎట్టకేలకు నగర పంచాయతీ అధికారులు చలివేంద్రాలలో మంచి నీళ్ల ఏర్పాటు చేశారు. ప్రజాశక్తి మినీ ఎడిష న్ లో శనివారం వెలువడిన 'అలంకార ప్రాయంగా చలివేంద్రాలు' కథనానికి స్పందించిన అధికారులు చలివేంద్రాల్లో కూలింగ్ వాటర్ క్యాన్లను అందు బాటులోకి తీసుకొచ్చి ప్రజల దాహార్తిని తీర్చారు.



బోసుబొమ్మ సెంటర్ లోని చలివేంద్రం

కార్పొరేట్ క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శ్రీ షిర్డి సాయి ట్రస్టు ఆధ్వర్యంలో గుంటూరులోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్ నందు శనివారం కార్పొరేట్ క్రికెట్ లీగ్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. పోటీలను గుంటూరు ఎ.ఎస్.పి. నచికేత్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణ వలన మంచి సోదరభావం, స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈనెల 18వ తేదీ ఆదివారం ఫైనల్స్ పోటీలు జరుగుతాయని తెలిపారు. ట్రస్టు నిర్వాహకులు నారాయణమూర్తి, నాంచారయ్య మాట్లాడుతూ షిర్డి సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో వృద్ధాశ్రమ, అనాథాశ్రమం,లలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అలాగే వివిధ ఉచిత వైద్య శిబిరాలను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.

నేడూ విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు: ఎస్ఇ

ప్రజాశక్తి-విజయవాడ : ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ ఎన్‌టిఆర్ జిల్లాలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లోని విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యదావిధిగా పని చేస్తాయని ఎపిసిపిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎ మురళీమోహన్ తెలిపారు. ఈమేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ... వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఎంపి కుటుంబం కిడ్నాప్‌పై సిబిఐ విచారణ జరపాలి : టిడిపి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వైసీపీ ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ ఉదంతంపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్సీ, ఉత్తరాంధ్ర ప్రాంత టీడీపీ ఇన్ ఛార్జ్ బుద్దా వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నుంచి విజయసాయిరెడ్డికి, అతని కుటుంబసభ్యులకు ప్రాణ హాని ఉందన్న అనుమానం వ్యక్తం చేశారు.ఈ కిడ్నాప్‌లు, ప్రాణాలు తీయడానికి వెనుకాడకపోవడం లాంటి వాటికి ప్రధానకారణం విశాఖపట్నం కేంద్రంగా జరిగిన భూకబ్జాలేనని ఆయన అన్నారు. వైసీపీ ఎంపీ కుటుంబసభ్యుల కిడ్నాప్ ఉదంతాన్ని కేంద్ర ప్రభుత్వం సుమోటాగా తీసుకొని, తక్షణమే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

యాత్ర తెచ్చిన తంటా



వైసిపి, టిడిపి కార్పొరేటర్ల బృందం 14 రోజులపాటు చేసిన విజ్ఞాన యాత్ర ఏ మేరకు విజయవాడ నగరపాలక సంస్థకు ఏమేరకు ప్రయోజకకరంగా ఉంటుందో చూడాలి. వైసిపి ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ అంతా తానై ఈ యాత్ర నడిపారు. అయితే ఈ యాత్రతో నగర ప్రజలకు ఒరిగేదేమిటోగాని కార్పొరేటర్ల మధ్య విభేదాలకు మాత్రం కేంద్ర బిందువుగా మారిందని చెప్పవచ్చు. వెంకట సత్యనారాయణ వ్యవహారశైలి పట్ల తోటి కార్పొరేటర్లు గుర్రుగా ఉన్నారు. తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. యాత్ర ముగించుకొని రెండు రోజుల తర్వాత దాని విశేషాలను వివరించడానికి శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ఇద్దరు డిప్యూటీ మేయర్లు, అత్యధిక మంది కార్పొరేటర్లు గైర్హాజరయ్యారు. ఇది అధికార వైసిపిలో తీవ్రమైన చర్చకు దారితీస్తోంది. తమకు కనీస గుర్తింపు లేనప్పుడు ఎందుకు హాజరుకావాలని ఓ డిప్యూటీ మేయర్ ప్రశ్నించే పరిస్థితి ఏర్పడింది. విఎంసి కార్యాలయ పిఆర్ఒ పంపిన మీడియా సమావేశం వివరాల్లో తమ పేర్లు లేవని, అలాంటప్పుడు ఆ సమావేశానికి ఎలా వస్తామని ఆమె వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే రీతిలో మరో డిప్యూటీ మేయర్ కూడా గుర్రుగా ఉన్నారు. గతేడాది జూన్లో నిర్వహించిన విజ్ఞాన యాత్రకు గుర్తుగా డిప్యూటీ మేయర్లకు జ్ఞాపికలు తీసుకొచ్చారు. అయితే ఇప్పుడు కనీసం అవి కూడా లేకపోగా, యాత్ర ప్రోగ్రామ్ కాంట్రాక్టర్ హేమంత్‌ను మీడియా సమావేశం ముగిసిన తర్వాత శాలువాతో సన్మానించడం వారికి పుండు మీద కారం చల్లినట్లయింది. విఎంసిలో కాంట్రాక్టర్‌కు ఉన్న విలువ కూడా డిప్యూటీ మేయర్లకు లేదా అంటూ అధికార వైసిపిలోని పలువురు కార్పొరేటర్లు తమ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మే 31వ తేదీ సాయంత్రం విజయవాడలో బయలు దేరిన యాత్ర ఈనెల 14 రాత్రితో ముగిసింది. అయితే ఈ యాత్రలో వాహనాల ఏర్పాటు దగ్గర నుంచి ఇతర అన్ని రకాల వసతుల వరకు వైసిపి ఫ్లోర్‌లీడర్‌కు అంతా సపరేట్ అన్నట్లు సాగిందని పలువురు కార్పొరేటర్లు చెబుతున్నారు. చివరి దశలో కోల్‌కతాలో ఎటు వెళ్లానే విషయంలో ఫ్లోర్‌లీడర్‌కు, అధికార వైసిపిలోని ఓ కార్పొరేటర్‌కు మధ్య వాదోపవాదాలు చోటు చేసుకున్నట్లు సమాచారం. దీంతో మిగిలిన కార్పొరేటర్లు సర్దిచెప్పాల్సి వచ్చినట్లు తెలిసింది. అంతేగాక ఈ బృందంతో వెళ్లిన ఓ అధికారి పట్ల కూడా పలువురు కార్పొరేటర్లు రుసరుసలాడినట్లు తెలిసింది. ఎప్పుడూ ఫ్లోర్‌లీడర్ వెంటే ఉంటే...యాత్ర సమయంలో ఆయా ప్రాంతాల విశేషాలు, వివరాలు తమకు ఎవరు చెబుతారని ఆ అధికారిని ప్రశ్నించినట్లు తెలిసింది. ముందుగా అనుకున్నట్లు యాత్ర సాగలేదని పలువురు కార్పొరేటర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తిరుగుప్రయాణంలో కోల్‌కతా విమానాశ్రయానికి ఈనెల 14వ తేదీ తెల్లవారుజామునే కార్పొరేటర్ల బృందం చేరుకున్నా మధ్యాహ్నం 3 గంటల తరువాత విమానం ఎక్కాల్సి రావడం, దీంతో గంటల తరబడి విమానాశ్రయంలోనే కార్పొరేటర్లు నిరీక్షించక తప్పలేదని, దీనికితోడు భోజనం, ఇతర అవసరాలకు ఇబ్బంది పడాల్సి వచ్చిందని కార్పొరేటర్లు చెబుతున్నారు. ఈ యాత్రకు సుమారు రూ.47 లక్షల వరకు ఖర్చయినట్లు మీడియా సమావేశంలో కమిషనర్ వివరించారు.

- విహెచ్.రాజు